# ఆశావాదం



*తవ భర్తా చ రాగీవా*
*దేశకాల విపర్యయః*
*వణిగ్వర వినాశోవా*
*నందోరాజా భవిష్యతి*

***భావం:*** మీ భర్తకు మీ మీద ప్రేమ కలగవచ్చు. దేశ కాల పరిస్థితులు తారుమారు వచ్చు. వర్తకశ్రేష్ఠుడు మరణించవచ్చు. నందుడు రాజు కావచ్చు.

పాటలీపుత్ర నగరంలో అంతః పురమంతా కలకలంగా ఉంది. దక్షిణ దేశం నుంచి వర్తకుడొకడు రకరకాల చీరలు తెచ్చి విక్రయిస్తున్నాడు. కాంచీపురం నుంచి పట్టుచీరలూ, కర్ణాట దేశం నుంచి హొంబట్టు చీరలూ, ఆంధ్రదేశంలోని సూరవరం, కామవరం నుంచి జరీపూల నేత చీరలూ రాసులు పోసి ఉన్నాయి. అంతఃపురం లోని స్త్రీలు చీరలను ఎన్నుకుంటున్నారు. కొందరు అప్పటికప్పుడే పైకమిస్తున్నారు. మరి కొందరు అప్పుగా తీసుకుంటున్నారు.

మహారాజు ముద్దుల భార్య ముర పాతిక చీరల దాకా కొనుక్కున్నది. వెంటనే బంగారు నాణేలను చెలికత్తె ద్వారా తన మేడ నుంచి తెప్పించి వర్తకుడికి ఇప్పించింది. వర్తకుడు విక్రయిస్తున్న చోట పట్టమహిషి గృహానికి పక్కనే ఉంది. పట్టమహిషి మహారాజు ప్రేమకు పాత్రురాలు కాదు. ఆమెవద్ద ధనం లేదు. పుట్టింటి నుంచి వచ్చిన అరణపు దాసి 'అమ్మా, మీరూ చీరలు కొనుక్కోండి' అంది. పట్టమహిషి నిస్సహాయంగా చూసింది. దాసి ఊరుకోకుండా 'అమ్మ, శరన్నవరాత్రులు రాబోతున్నాయి' అంది నిజమే. నవరాత్రి ఉత్సవాలలో సవతి ప్రతి దినమూ కొత్త చీరతో సంబరం జరుపుకుంటే తాను నిస్సహాయంగా చూడడం తప్ప ఏం చెయ్యగలదు?

భర్త అనురాగమే లేని తనకు చీరలూ, నగలూ దేనికి? 'అమ్మా ధనం ఇప్పుడే ఇవ్వనక్కరలేదు'

' ఎప్పటికైనా అప్పు తీర్చాలి కదా'

'మనకి మంచి రోజులు వస్తాయి. రేపటి విషయం ఇప్పుడు ఆలోచించడం ఎందుకు? భవిష్యత్తు అన్ని విధాలా బాగుండవచ్చు. మీ భర్తకు మీ మీద ప్రేమ కలగవచ్చు. దేశకాల పరిస్థితులు మారవచ్చు వర్తకశ్రేష్ఠుడు మరణించవచ్చు మీ కుమారుడు నందుడు రాజు కావచ్చు'

ఆశావాద దృక్పథం మంచిదనీ, ఆ దృక్పథంవల్ల విజయమూ, ఆనందమూ కల్గుతాయనీ అధునిక మనస్తత్వ శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

ఆశావాదాన్ని సూచించడానికి మన వాళ్లు' నందోరాజా భవిష్యతి' అంటా
ఈ కథలో ఆలోచించవలసిన విషయాలు రెండున్నాయి. బహు భార్యాత్వ
వల్ల స్త్రీలకెంత నష్టం కలిగిందన్నదీ పలు భార్యల ద్వారా సంతానం పొంద
వల్ల కలిగే వారసత్వ యుద్ధాలు చరిత్రను ఎంతలా మార్చేయన్నదీ మ
ఆలోచించాలి. సరే ఆ విషయం గతమే. ఇప్పుడు ఆలోచించాల్సిన రెం
విషయం అశావాదంతో అప్పు చెయ్యవచ్చునా? అమెరికా వంటి అగ్రరాజ్య
సబ్‌ప్రైమ్ లోన్సు వల్ల కొట్టుకుపోతూంటే సామాన్యులు 'ఎలాగోలా తీర్చేద్
లేదా ఎగ్గొడదాం' అన్న అశావాదంతో అప్పు చెయ్యవచ్చునా? కొంత ఆశా
దృక్పథమూ, కొంత వాస్తవ దృక్పథమూ మేలు కలయిక మంచిదేమో క

******